# జగన్మోహిని కేశవస్వామిని దర్శించుకున్న ఎస్ ఈ ఆర్ పి సీఈఓ వాకాటి కరుణ

**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 16:** కోనసీమ జిల్లాలోని అతి పురాతన, ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ ఙ గోపాల స్వామి వారి దేవస్థానం గురువారం తెలుగు రాష్ట్రాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులతో కిటకిటలాడింది. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఎస్ ఈ ఆర్ పి (గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ) సీఈఓ, ముఖ్య ప్రణాళికాధికారి వాకాటి కరుణ ఆలయానికి విచ్చేసి శ్రీ జగన్మోహిని కేశవస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆమెకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.ప్రధాన అర్చకులు వాడపల్లి శేషాచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. అనంతరం దేవస్థానం అసిస్టెంట్ కార్యనిర్వాహణాధికారి దత్తు స్వామివారి శేషవస్త్రం, చిత్రపటాన్ని అందించి వాకాటి కరుణను సత్కరించారు.

దేవస్థానంలో భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు తగిన ఏర్పాట్లు చేసి దర్శనం సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు. ఆలయ మహిమను చాటుతూ నిత్యం వేలాది మంది భక్తులు ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శిస్తున్నారని అధికారులు తెలిపారు.




# పెన్ పవర్

కాకినాడ

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# చెముడులంక సర్వీస్ రోడ్డు పనులు పూర్తయ్యేది ఎప్పుడు...?

- ఎక్కడికక్కడ తవ్వేసి వదిలేసారు
- రెండేళ్లైనా ఆక్రమణలు నిర్ధారించడం లేదు
- విద్యుత్ లైన్లు మార్చడం లేదు




**ఆలమూరు, పెన్ పవర్,జూలై 16;**2016(ఎ) నాలుగు లైన్ల జాతీయ రహదారిని అనుకుని ఆలమూరు మండలం లంక గ్రామాల్లో నిర్మిస్తున్న సర్వీస్ రోడ్డు పనులు ముందుకు సాగడం లేదు. మడికి కూరగాయల మార్కెట్ నుంచి చొప్పెల్ల లాకులు సమీపం వరకూ సుమారు మూడు కిలోమీటర్లు ఈ సర్వీస్ రోడ్ నిర్మాణం చేపడుతున్నారు. ఈ హైవేని ఆనుకుని లంక గ్రామాలు అధికంగా ఉండటం వల్ల ప్రమాదాలు విపరీతంగా జరుగుతున్నాయి. ఈ విషయాన్ని ముందుగానే గుర్తించి 2000 సంవత్సరంలో నాలుగు లైన్ రోడ్డుగా విస్తరించినప్పుడు 12 మీటర్ల సర్వీస్ రోడ్డు నిర్మాణానికి భూ సేకరణ చేపట్టారు. కాని సర్వీస్ రోడ్డును నిర్మించలేదు. అయితే రెండు సంవత్సరాలుగా రోడ్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నా పనులు ముందుకు సాగడం లేదు. ముఖ్యంగా చెముడులంక, మడికి సెంటర్లో ఆక్రమణ నిర్ధారించడంలో అధికారులు విఫలం అవుతున్నారు. రెండేళ్లుగా నేషనల్ హైవే, రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు వస్తున్నారు వెళ్తున్నారు తప్ప ఎక్కడ వరకు ఆక్రమణలు ఉన్నాయనేది నిర్ధారించలేకపోతున్నారు.12 మీటర్లు పూర్తిగా పాతికేళ్ల క్రితమే తీసుకున్నామని అందుకు సంబంధించి నష్ట పరిహారం కూడా చెల్లించామని హైవే అధికారులు చెప్తున్నారు. కానీ కొందరు గృహ,షాపుల యజమానులు మాత్రం ఏడు నుంచి పది మీటర్లు మాత్రమే తమ వద్ద భూ సేకరణ జరిగిందని అందువలన మాకు నష్ట పరిహారం చెల్లించాలని వారు పట్టుబడుతున్నారు.హైవే ప్రాజెక్టు డైరెక్టర్, కొత్తపేట ఆర్డీవోలు కూడా ఇక్కడికి వచ్చి పరిశీలించారు. అసలు,ఆక్రమణలు నిర్ధారించాలని సూచించారు. కాని అధికారులు వస్తున్నారు వెళు తున్నారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

### గోతులు తవ్వేసి వదిలేసారు

ఇదిలా ఉండగా సుమారు 80 శాతం సర్వీసు రోడ్డుకు సంబంధించి డ్రైనేజీ నిర్మించారు. అలాగే హైవేకు సర్వీస్ రోడ్డుకు మధ్యన పటిష్టమైన కాంక్రీట్ గోడను నిర్మించారు. అయితే మూడు నెలలుగా సర్వీసు రోడ్డు నిర్మాణానికి పెద్దపెద్ద గోతులు పెట్టి పాత మట్టిని తొలగించారు. కానీ అప్పటి నుంచి అలాగే వదిలేశారు.ఊరంతా గోతులు ఉండడంతో గ్రామస్తులు ఊర్లోకి వెళ్లి రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గోతుల్లో పడుతూ లేస్తూ వెళ్లాల్సి వస్తుంది. ముఖ్యంగా చెముడులంక హై స్కూల్ వద్ద డ్రైన్ కూడా నిర్మించకుండా గోతులు పెట్టి నిలిపివేశారు. దీంతో విద్యార్థులు స్కూలుకు వెళ్లడానికి రావడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. 15 రోజులుగా మొత్తం పనులన్నింటినీ నిలిపేశారు. ఈ నిర్మాణానికి ఉపయోగించే యంత్రాల జాడ కూడా కనిపించడం లేదు. దీంతో లంక గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణలు తొలగించడం మాట ఎలాగున్నా మిగిలిన చోట్ల డ్రైనేజీ, గోడ నిర్మించి గోతులు పెట్టి వదిలేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇది ఎలా ఉండగా ఈ సర్వే సంబంధించి సుమారు 110 వృక్షాలు అడ్డుగా ఉన్నాయని తొలగించారు. అలాగే విద్యుత్ లైన్లు కూడా ఉన్నాయి. అవి మార్చడానికి నేషనల్ హైవే వారు విద్యుత్ శాఖకు సుమారు నాలుగు కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది. హైవే అధికారులు ఆ దిశగా అడుగులు వేయడం లేదు.ఆ సొమ్ములు చెల్లిస్తే ప్రస్తుతం ఉన్న చిన్న విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో ఐరన్ టవర్ పోల్స్ ను వేస్తారు. అందువల్ల ఇప్పటికైనా హైవే, రెవెన్యూ అధికారులు స్పందించి ఈ సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని లంక గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

# ఇర్రిపాకలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో యనమల రామకృష్ణుడు భేటీ

**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 16:** జగ్గంపేట మండలం ఇర్రిపాకలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వగృహానికి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు గురువారం చేరుకున్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ యనమల రామకృష్ణుడికి స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ఇరువురు నేతలు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. అల్పాహారం అనంతరం యనమల రామకృష్ణుడు, జ్యోతుల నవీన్ కలిసి కిర్లంపూడి వెళ్లి మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కుటుంబాన్ని పరామర్శించేందుకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, అనుకూల శ్రీకాంత్, నీలం శ్రీను, తూము కుమార్ తుని, జగ్గంపేట నియోజకవర్గాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# ఎట్టకేలకు జొన్నాడ సర్వీస్ రోడ్డు నిర్మాణం



### అగ్రిమెంట్లు కుదుర్చుకోవడంలో జాప్యం

**ఆలమూరు, పెన్ పవర్, జూలై 16;**కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం జొన్నాడ ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్లు నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతుంది. వారంలో పూర్తి చేస్తామని గత నెల 23న ఒక పక్క వాహనాలను నిలిపివేసి పనులు ప్రారంభించారు. అయితే పాత, కొత్త కాంట్రాక్టు సంస్థలు, నేషనల్ హైవే అధికారులు మధ్య అగ్రిమెంట్లులో కుదుర్చుకోవడంలో జాప్యం జరగడం వల్ల పనులు ముందుకు సాగడం లేదు. ఎట్టకేలకు బుధవారం ఓ పక్కన రోడ్డు నిర్మాణం పూర్తి చేసారు. మరో మూడు ముక్కల సర్వీసు రోడ్లు కూడా ఈ నెలలో పూర్తి చెయ్యడానికి చర్యలు చేపడుతున్నారు. ఇదిలా ఉండగా ఫ్లై ఓవర్ పనులు కూడా వేగంగానే జరుగుతున్నాయి. విశాఖపట్నం నుండి జిప్సం ను పెద్ద మొత్తంలో తరలించి అప్రోచ్ రోడ్డు పనులు చేపడుతున్నారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతున్న నేపథ్యంలో తక్షణమే ఈ సర్వీస్ రోడ్లు నిర్మించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ లు చేయని ప్రయత్నం అంటూ లేదు. పాత కాంట్రాక్టర్ సంస్థ "సృతి" ని తప్పించి వేరే వారికి ఇవ్వాలని వీరు పట్టుపట్టారు. కొత్త కాంట్రాక్టు సంస్థకు అప్పగించాలని కేంద్ర రవాణా ఉపరితల మంత్రిత్వ శాఖకు సిఫార్సు చేయించారు. ఈ నేపథ్యంలో ఆ పాత కాంట్రాక్ట్ సంస్థ ద్వారానే కొత్తగా "ఎమ్ శ్రీ హైదరాబాదు" సంస్థకు ఈ నిర్మాణ బాధ్యతలు అప్పగించారు.

# ముద్రగడ మృతి రాష్ట్రానికి తీరనిలోటు



-శాసనమండలి చైర్మన్ కొయ్యా మోషేన్ రాజు.

**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 16:**మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం మృతి రాష్ట్రానికి తీరనిలోటని శాసనమండలి చైర్మన్ కొయ్యా మోషేన్ రాజు అన్నారు.కిర్లంపూడి ముద్రగడ నివాసం ఆవరణలో ఉన్న ముద్రగడ సమాధి వద్ద శాసనమండలి చైర్మన్ కొయ్యా మోషేన్ రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ముద్రగడ తనయుడు ముద్రగడ గిరిబాబును కొయ్యా మోషేన్ రాజు పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు.అలాగే మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ తోపాటు పలు పార్టీల నాయకులు ముద్రగడ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# నూతనంగా బాధ్యతలను స్వీకరించిన డీడీవో ను కలిసిన ఎంపీడీవో ఏ. రాజు

**ఆలమూరు, పెన్ పవర్, జూలై 16;**ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో రాష్ట్రవ్యాప్తంగా ఎంపీడీవోలను డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్లుగా (డీడీవో) ప్రభుత్వం పదోన్నతి కల్పించిన విషయం తెలిసిందే.అందులోని భాగంగా ఇటీవల శ్రీకాకుళం జిల్లా సారవకోటలో విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట డివిజన్ డెవలప్మెంట్ ఆఫీసర్ (డీడీఓ)గా బాధ్యతలు స్వీకరించిన కె. సురేష్‌కుమార్‌ను ఆలమూరు మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఏ. రాజు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఏ రాజు మాట్లాడుతూ పదోన్నతిపై నూతన బాధ్యతలు చేపట్టిన కె. సురేష్‌కుమార్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి ఉన్న పరిపాలనా అనుభవంతో కొత్తపేట డివిజన్‌లో ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.డీడీవో కె. సురేష్‌కుమార్ మాట్లాడుతూ,ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా, సమర్థవంతంగా ప్రజలకు చేరవేస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఏ. రాజు మరోసారి డీడీఓ కె. సురేష్‌కుమార్‌కు అభినందనలు తెలియజేసి, నూతన బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.




01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# మాజీ మంత్రి ముద్రగడ మృతి రాష్ట్రానికి తీరనిలోటు







-ముద్రగడ కుటుంబానికి పలువురు వైసిపి నేతలు పరామర్శ.

-ముద్రగడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వైసిపి నేతలు

**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 16:** మాజీ మంత్రి కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం మృతి తీరని లోటని పలువురు వైసిపి నేతలు అన్నారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా , ఉమ్మడి విశాఖ,విజయనగరం జిల్లాల కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు, మాజీ మంత్రులు , తోట నరసింహం, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ,పినిపే విశ్వరూప్,మాజీ ఎమ్మెల్యేలు వంగా గీత, ధర్మశ్రీ, మాజీ ఎంపీలు రవీంద్ర, చింతా అనురాధ, పెద్దాపురం వైసిపి ఇంచార్జి ఇంచార్జ్ దవులూరి దొరబాబు.తోట రాంజీ పలువురు పలువురు నేతలు ప్రత్తిపాడునియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబును,వారి సోదరుడు బాలుతోపాటు ముద్రగడ కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు.ముద్రగడ చిత్ర పటానికి, సమాధికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మీడియా తో మాట్లాడుతూ.ముద్రగడ మరణం తీరని లోటని వారి కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.ముద్రగడ అంత్య క్రియలు ప్రభుత్వ లాంచినాలతో జరిపించాలని వారు నిర్ణయించినప్పటికీ ముద్రగడ కోరిక మేరకు ఇంటి ఆవరణలో ఖననం చేశారన్నారు.అవమానించిన ప్రభుత్వంతో అధికార లాంచనం వద్దని ముద్రగడ ముందుగానే తెలి పారన్నారు.ఆయన నిర్ణయాలు మేరకే అన్ని కార్యక్రమాలు జరుపుతున్నారన్నారు. అంబటి రాంబాబు పై కేసు నమోదైన విషయంపై అధికారపార్టీ ముద్రగడను అవమానం చేయడంతో అంబటి వాగ్దాటి పెంచారన్నారు.


# మహా నాయకుడు ముద్రగడ ఆయన మన మధ్య లేకపోవడం దురదృష్టకరం.

**-కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పల్లంరాజు**

**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 16:** మహా నాయకుడు దివంగత మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం అని ఆయన మన మధ్య లేకపోవడం దురదృష్టకరమని మాజీ కేంద్ర మంత్రి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు మల్లిపూడి మంగపతి పల్లంరాజు అన్నారు. మాజీమంత్రి కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం అకాల మరణాన్ని చింతిస్తూ వారి చిత్రపటానికి, సమాధి వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ముద్రగడ కుమారులు ముద్రగడ వీర రాఘవరావు, (బాలు) ముద్రగడ గిరిబాబులను పరామర్శించి వారి కుటుంబానికి తమ తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేసారు. ముద్రగడ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఈ సందర్భంగా పల్లంరాజు మాట్లాడుతూ మెట్ట ప్రాంతంలో నీటి ప్రాజెక్టులను తీసుకురావడంలోను, రైతులకు మేలు చేయడంలోను ఎంతో ఖ్యాతి సంపాదించిన వ్యక్తిని కోల్పోవడం చాలా దురదృష్టం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ మల్లిపూడి రాంబాబు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ మట్టా శివప్రసాద్,పంతం నెహ్రూ,ప్రత్తిపాడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉమ్మిడి వెంకట్రావు, జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతు శివగణేష్, పీసీసీ సభ్యులు ధరణాలకోట శీను,పైడా రాంకుమార్, ప్రత్తిపాడు మండల అధ్యక్షుడు దొడ్డిపట్ల



సుబ్బరాజు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మోయ్యేటి సూర్యప్రకాశరావు, ప్రత్తిపాడు నియోజకవర్గ జిల్లా యువజన విభాగం నాయకులు రామకుర్తి సూర్యనారాయణ, ప్రత్తిపాడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎనుముల రాజా, ప్రత్తిపాడు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మోయ్యేటి నారాయణ, పెద్దిరెడ్డి వీరబాబు, ముప్పిడి రమేష్ మరియు ప్రతిపాడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు




## మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ మృతి తీరని లోటు.

**-మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తోట రవి**



**కిర్లంపూడి,పెన్ పవర్, జూలై 16:**కిర్లంపూడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంకు ఘన నివాళులు అర్పించారు.ఎంపీపీ తోట రవి ఆధ్వర్యంలో ఎంపీడీవో బి హరికృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొని ముద్రగడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఎంపీపీ తోట రవి మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం నీతి,నిజాయితీ,నిబద్ధత కలిగిన నాయకుడని కొనియాడారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అనేక పదవులు చేపట్టిన సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.అలాగే ఎంతోమందికి ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చేలా సహాయం చేశారని గుర్తు చేశారు.అటువంటి గొప్ప నాయకుడు మన మధ్య లేకపోవడం దురదృష్టకరమని అన్నారు.ఈ సందర్భంగా తోట రవి ముద్రగడ పద్మనాభంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షులు అల్లు శివరామకృష్ణ,మత్స శాఖ సహాయ తనిఖీ అధికారి బి రాజేంద్ర,ఏవో నాగం సుధామాధురి,ఏపిఓ నాయుడు,సీడిపీఓ మిరియాల పూర్ణిమ,పంచాయతీ కార్యదర్శి ఎన్టీఆర్ రమేష్,పలువురు ఎంపీటీసీలు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

## పెదపలోళ్ల ఎమ్.ఎమ్.ఆర్ టెంట్ హౌస్ ప్రారంభం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు చిర్ల.**



**ఆలమూరు, పెన్ పవర్, జూలై 16;**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి చేతుల మీదుగా పెదపళ్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్.ఎమ్.ఆర్ టెంట్ హౌస్ గురువారం ప్రారంభమైంది. పెదపళ్ల గ్రామానికి చెందిన సీనియర్ రిపోర్టర్ మూరా మణిరాజు ఏర్పాటు చేసిన టెంట్ హౌస్‌ను ముఖ్య అతిథిగా హాజరైన చిర్ల జగ్గిరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార రంగంలో కొత్తగా అడుగుపెడుతున్న మూరా మణిరాజుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ సంస్థ ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ కె.వి.ఎస్.ఎన్. రెడ్డి, పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నెక్కంటి వెంకట్రాయుడు (బుజ్జి), గొడితి బాబి, బొబ్బా వెంకన్న, గంట రామారావు, గంట కన్నరాజు, నూకపెయ్య సూరిబాబు, ఏడిద మెహర్, గంట శ్రీనివాస్, గ్రామ పెద్దలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, పలువురు పాత్రికేయులు, స్థానికులు పాల్గొని నూతన సంస్థ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## జై భీమ్ రావు భారత్ పార్టీ కాకినాడ జిల్లా సెక్రటరీగా ముఖే నాని బాబు నియామకం





**శంఖవరం / రౌతులాపూడి పెన్ పవర్ జులై 16:-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లో రౌతులపూడి మండలం రౌతులపూడి గ్రామం లో అంబేద్కర్ స్టాచ్యూ దగ్గర సమావేశం ఏర్పాటు చేసి జై భీమ్ రావు భారత్ పార్టీ అధ్యక్షులు జడ శ్రవణ్ కుమార్ ఆదేశాలతో కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షులు
పి ఏ సి చైర్మన్ ఏనుగుపల్లి కృష్ణ ప్రోబలంతో తంటాటి కిరణ్ కుమార్ అధ్యక్షతన పార్టీలోనికి పార్టీ కండువా కప్పి ముఖే నాని బాబు ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తంటాటి కిరణ్ కుమార్ మాట్లాడుతూ నాని బాబు నీ పార్టీలోకి ఆహ్వానించడం కాకుండా ఆయనను కాకినాడ జిల్లా సెక్రెటరీ గా మరియు సోషల్ మీడియా అధ్యక్షులుగా నియమించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియ జేశారు ముఖే నాని బాబు మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకానికి నాకిచ్చిన ఈ పదవులకు పార్టీ అధ్యక్షులు జడ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పని చేస్తానని నాకు ఈ అవకాశం ఇచ్చిన జై భీమ్ రావు భారత్ పార్టీ అధ్యక్షులు కు జడ శ్రావణ్ కుమార్ కాకినాడ జిల్లా అధ్యక్షులు తంటాటి కిరణ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు అనంతరం కిరణ్ కుమార్ సాలువాతో యూత్ సభ్యులు సత్కరించారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముఖే వీరబాబు, బత్తిన తాతాజీ, సికోలు సత్యనారాయణ, వేముల రవికుమార్, కడారి కృష్ణ, ఎలుగొండ రాము, ఎల్లుండి కృష్ణ, కందనాడ అప్పారావు, మాస రవికుమార్, కర్రి బాబి, మరియు రౌతులపూడి జై భీమ్ యూత్ సభ్యులు గిడజం గ్రామం దళిత నాయకులు యూత్ సభ్యులు రౌతులపూడి మండలంలోని పలు గ్రామాల జై భీమ్ యూత్ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## ముద్రగడ అంత్యక్రియల్లో వైసీపీ తీరు హేయం: జ్యోతుల నెహ్రూ




**కాకినాడ, పెన్ పవర్, జూలై 16:** మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం అంత్యక్రియల సందర్భంగా వైసీపీ నాయకులు, ఆ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యవహరించిన తీరు హేయనీయమని జగ్గంపేట ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడు, టీడీపీ నాయకుడు జ్యోతుల నెహ్రూ విమర్శించారు. గురువారం కాకినాడ జిల్లా టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముద్రగడ పద్మనాభం నమ్మిన సిద్ధాంతం కోసం రాజీలేని పోరాటం చేసిన నిక్కచ్చి నాయకుడని కొనియాడారు. అలాంటి నాయకుడి అంత్యక్రియలను రాజకీయ ప్రయోజనాల కోసం వైసీపీ వినియోగించుకోవడం ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. కుటుంబ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకుని గందరగోళం సృష్టించడం, పోలీసులతో వాగ్వాదానికి దిగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. తాను చేసిన ఆరోపణల్లో ఏవైనా అసత్యాలు ఉంటే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని జ్యోతుల నెహ్రూ సవాల్ విసిరారు. ఈ సమావేశంలో పోతుల మోహనరావు, కొండలరావు, సుమన్, సుబ్బారావు, ఉండవల్లి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనకు ప్రజల సహకారం కీలకం: ప్రత్తిపాడు పోలీసులు



**కాకినాడ, పెన్ పవర్, జూలై 16:** గంజాయి సాగు,రవాణా, విక్రయం, వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజల సహకారం అత్యంత అవసరమని ప్రత్తిపాడు ఎస్ఐ లక్ష్మీకాంతం అన్నారు. కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ ఆదేశాల మేరకు గురువారం ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గంజాయి నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి వంటి మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తుతో పాటు కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. గంజాయి సంబంధిత కార్యకలాపాలు చట్టరీత్యా శిక్షార్హమైన నేరాలని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా ఈగల్ టోల్‌ఫ్రీ నంబర్ 1972కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఈగల్ అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్వర్గీయ మాజీ మంత్రి ముద్రగడ కుటుంబానికి టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు పరామర్శ.

**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 16:**స్వర్గీయ మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ కుటుంబానికి మంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు గురువారం పరామర్శించారు.దివంగత మాజీ మంత్రి,కాపు ఉద్యమ నేత, రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ గత మంగళవారం కాలం చేసారు. దీంతో ముద్రగడ కుమారులు ముద్రగడ వీర రాఘవరావు(బాలు),ముద్రగడ గిరిబాబు లను పరామర్శించి వారి కుటుంబానికి తమ తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష తోట నవీన్, టిడిపి నాయకులు తూము కుమార్,చదరం చంటిబాబు, కాళ్ళ వెంకటేష్, నీలం శ్రీను, అనుకుల శ్రీకాంత్,పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.



